Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
16-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 343

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఆత్మనిర్భర్'లో భాగంగా..
# డేటా సెంటర్లు

**దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది**

**టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ**

2లో




# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

- మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
- జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
- ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

- రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు.

## రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

**ఇందుకోసం కేంద్రంతో కలసి పనిచేస్తాం**

**రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం రేవంత్**

**వికారాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని

## ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

**క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న?**



2లో

## ఎపిలో మద్యం పాలసీ ఖరారు

**నేటి నుంచే కొత్త పాలసీ అమలు**

**డిజిటల్ పేమెంట్లకు అనుమతి**



అమరావతి,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):ఏపీలో నూతన మద్యం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి అంటే గురువారం నుంచే రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ



# ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు



(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ–2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్ధాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.

# ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఏఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.



# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతు న్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడవు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

# ఎపిలో మద్యం పాలసీ ఖరారు

డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా.. కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల పక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ పక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా.. రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి కొల్లు వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

# అర్ధరాత్రి ఆటో ఎక్కిన యువతిపై అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## ఫాక్స్‌కాన్ ఘనత మాదేనన్న కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లక్ష మంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్‌కాన్ కంపెనీని కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరికొన్ని నెలల్లో కంపెనీ ప్రారంభం కానుండటం గర్వంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టి మరింత విస్తరిస్తారని ఆశిస్తున్నానని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హాన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు చెందిన ఫాక్స్‌కాన్ తెలంగాణలో రూ.1656 కోట్లకుపైగా పెట్టుబడితో కొంగరకలాన్‌లో పరిశ్రమను నెలకొల్పనుంది. దీనికి సంబంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో 2023లో ఫాక్స్‌కాన్ ఒప్పందం చేసుకున్నది. గతేడాది మార్చి 15న కొంగరకలాన్‌లో కేటీఆర్ ఫాక్స్‌కాన్‌కు భూమిపూజ చేశారు. తాజాగా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సముఖత వ్యక్తం చేసింది.



## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

### హాజరు కావాలంటూ అభ్యర్థులకు సమాచారం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు మంగళవారం ఉదయం విద్యాశాఖ ప్రకటించినప్పటిక ఈసాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో వెంటనే మళ్లీ కౌన్సిలింగ్ ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. డీఎస్సీ కౌన్సెలింగ్‌ను మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ పక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించారు. దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆయా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు.డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

## కలసి ముందుకు వెళ్లండి

### మెదక్ నేతలతో పిసిసి చీఫ్ మహేశ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. గాంధీభవన్ లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక చేశారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్? జిల్లాలో గ్రౌండ్?లెవల్?లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచేయాల న్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.





## లండన్‌లో తొలిసారి అలయ్‌బలయ్

### హాజరైన ప్రవాస తెలంగాణ వాసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా పరాయి గడ్డపై అలాయి బలాయి సాంస్కృతికి నాంది పలికారు. ప్రతి దేశంలో ఇప్పుడు ఎన్నో కుల సంఘాలు మత సంఘాలు రాష్ట్ర సంఘాలు, జిల్లా సంఘాలు ఇలా తెలుగు వారందరూ ఏదో ఒక సంస్థ ద్వారా సంఘాల ద్వారా విడిపోయి ఉన్నారు అందరిని కులాలకు మతాలకు అతీతంగా అందరిని ఒక వేదికపై తీసుకువచ్చి తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు అన్నదమ్ములు వాళ్ళు కలిసి ఉండాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా సీక్క చంద్ర శేకర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుముల నుండి వచ్చిన మిత్రులు వివిధ రాజకీయ పార్టీలకు, సంస్థలకు చెందిన ప్రముఖులు మరియు డాక్టర్స్ ,ఇంజనీర్స్ వివిధ వ్యాపారాలకు సంబంధించిన వ్యాపారవేత్తలు అందరూ ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని ,ఈ యొక్క ఆలయబలై ప్రతి సంవత్సరం ఇంకా అంగరంగ వైభవంగా చేసుకోవాలని కొనియాడారు. వివిధ తెలంగాణ రుచికరమైన వంటలు ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. మొదటి గా అలయ్ బలై కండువా కప్పి ప్రారంభించడం జరిగింది, యూకె లో 20 సంవత్సరాల ఆయన సందర్భంగా కూడా ఒక మంచి తటస్థ వేదిక నాంది పలకడం కూడా ఎంతో ఆనంద దాయకం అన్ని అలై బలై సభ్యులు కొనియాడారు.. ఎన్నో సంవత్సరాలుగా ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలిసిన సందర్భాలు తక్కువ , దశాబ్ కిందటి మిత్రులను కూడా ఈ వేదిక ద్వారా కలుసుకోవడం అలాగే ఎటువంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదని ఇది కేవలం స్నేహపూర్వక కలయికనే మరియు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకొని అందరూ అలైబలే చెప్పుకొని తారతమ్యాలను మరచి ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమం చేసుకున్నారని ఈ సందర్భంగా సభ్యులు అతిధులు కొనియాడారు.

## రాష్ట్రంలో చిత్తవుతున్న పత్తి రైతు

### ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు. 'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్‌ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజి ౖ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷శాఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.



## అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

### పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు.ఓజీర౹బర ఐబీపజీస ఉనీబీట: కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్లు పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామన్నారు మంత్రి సీతక్క.



## రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి, ఉత్తమ్, సీతక్క


న్యూఢిల్లీ,అక్టోబర్15(ఆర్ఎన్ఎ): మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.

## ఎడిటోరియల్

నిరాడంబరంగా, నిస్వార్థంగా జీవితం గడపడం అన్నది మహాత్ములకు మాత్రమే సాధ్యం. ఉన్నత పదవుల్లో ఉంటూ అతి సామాన్యంగా జీవితం గడపడం రుషితుల్యులకు మాత్రమే సాధ్యం. అలాంటి వారిలో దివంగత అబ్దుల్ కాలమ్ ఒకరు. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఎంతో సాదాసీదాగా ప్రజలతో..ప్రజల కోసం జీవించిన మహానుభావుడిగా పేరొందారు. రాష్ట్రపతి పదవిని ఓ సేవకుడిగా భావించి పని చేశారు. పుట్టినప్పుడు ఏమీ లేదని..పోయేప్పుడు ఏమీ ఉండదన్న సత్యం తెలిసిన జ్ఞాని ఆయన. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలామ్ 3వ వారు. ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981లో పద్మ భూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించింది. 2015 జూలై 27న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలామ్ (83) తీవ్ర గుండెపోటుతో కుప్పకూలి మరణించారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15 తమిళ నాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి.

## నిస్వార్థ సేవకుడు... మన అబ్దుల్ కలాం

### జయంతి సందర్భంగా నివాళి



పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవ టానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్క్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954లో భౌతికశాస్త్రంలో, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగులో పట్టా పొందారు. కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డివో) వారి ఏరోనాటికల్ డెవెలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరాడు. కలామ్ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించారు. కానీ డిఆర్‌డివోలో ఉద్యోగం చేయడంతో అతను సంతృప్తి చెందలేదు. తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశాడు. 1980 జులైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. 1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్ఎల్వి, ఎస్ఎల్వి-÷-ఖళఖ్ఖ ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశారు. ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయి. ఎస్ఎల్వి రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి. 1992 జులై నుంచి 1999 డిసెంబరు వరకు ప్రధానమంత్రి శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డివో ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్ అణు పరీక్షల్లో కలాం రాజకీయ, సాంకేతిక పాత్ర నిర్వహించారు. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి. కలామ్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలోనూ కృషిచేశారు.

### ఆధ్యాత్మిక చింతన

## నేడు శరత్ పౌర్ణిమ పుణ్య తిథి

### అన్నదానం చేస్తే మంచిదని పురాణోక్తి

హిందూ మతంలో తిథులు, వారాలు, నక్షత్రాలు, రాశులు ఇలా ఒక్కోదానికి ఒక్క ప్రత్యేకత ఉంది. తిథి వార నక్షత్రాల మేరకు నడచుకోవడం సనాతనంగా వస్తోంది. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్ష పౌర్ణమిని శరత్ పూర్ణిమగా పేర్కొంటారు. ఈ పూర్ణిమను పలు ప్రాంతాల ప్రజలు పండుగగా చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున శ్రీకృష్ణుడు, రాధలతో పాటు శివపార్వతులను పూజించే సంప్రదాయం ఉంది. అంతే కాదు చంద్రుడిని కూడా పుజిస్తారు. శరత్ కాలంలో ఈ రోజున చంద్రుడు 16 కళల్లో ప్రకశిస్తాడని.. చంద్రుని కిరణాలలో అమృతం ఉంటుందని నమ్మకం. ఈ రోజున చేసే పూజకు, స్నానానికి, దానానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. శాస్త్రాల ప్రకారం ఈ రోజున దానధర్మాలు చేయడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందుతారని న మ్మిక. పంచాంగం ప్రకారం ఆశ్వీయుజ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి తిథి అక్టోబర్ 16 బుధవారం రాత్రి ప్రారంభమవుతుంది. ఇది మరుసటి రోజు అంటే గురువారం అక్టోబర్ 17 సాయంత్రం 04:53 గంటలకు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో శరత్ పూర్ణిమ పండుగను అక్టోబర్ 16 న మాత్రమే జరుపుకుంటారు. ఆ రోజు సాయంత్రం చంద్రోదయం జరుగుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్న వితరణ చేయడం మంచిదని నమ్మకం. ఈ రోజున అన్నం సంతర్పణ చేయడం వల్ల లక్ష్మీ దేవిని ప్రసన్నం అవుతుందని ఇంట్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయని నమ్మకం. బియ్యం శ్రేయస్సు, సంపదలకు చిహ్నంగా పరిగణించబడుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల లక్ష్మీ దేవి ప్రసన్నురాలై ఇంట్లో సంపద పెరుగుతుంది. అంతే కాదు, శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల మనిషి జీవితంలోని సమస్యలు తొలగిపోయి మంచి ఫలితాలు లభిస్తాయని పురాణోక్తి.

## నగర ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడేనా?

### రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు

### ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు

హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, శివారు గ్రామాలు అన్నీ నగరంలో కలసిపోతున్నాయి. దీనికితోడు గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వస్తున్నారు. దీనికితోడు టూ వీలర్, కార్లు తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. వీటి ఉపయోగం పెరుగుతోంది. కరోనా తరవాత సొంత వాహనాల్లో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. మెట్రో అందుబాటులో కి వచ్చినా ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడడం లేదు. మరోవైపు హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, అందుకు మించి అన్నట్లుగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. నగర రోడ్లపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఓ గంటలో గమ్యం చేరుకుంటామన్న భరోసా కలగడం లేదు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేక పోతున్నారు. దీనికితోడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో పోలీసులు అలసత్వం కూడా తోడవుతోంది. దీంతో నిత్యం నగర జీవనం దుర్భరంగా మారుతోంది. అంబులెన్సులు కూడా పరుగెత్తలేని పరిస్థితి ఏర్పడింది. శని,ఆదివారాల్లో కడూఆ ట్రాఫిక్ తగ్గడం లేదు. మెహదీపట్నం నుంచి ఐటి కారిడార్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయి. వేలాది ఐటీ కంపెనీలు.. రోజుకు సుమారు 15,20 లక్షల మంది వాహనదారులు రాకపోకలు సాగించే అత్యధిక రద్దీ ప్రాంతం.. కావడంతో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు కొదువ లేదు. దీనికి చెక్ పెట్టడానికి సైబరాబాద్ పోలీసులు అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. తాజాగా ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న, అత్యధికంగా వాహనాల రాకపోకలు సాగించే ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడున్న రోడ్లను విస్తరించి, ప్రత్యేకంగా ఫ్రీ లెఫ్ట్ వెల్లడానికి సరిపడా రోడ్లను విస్తరిస్తున్నారు. గచ్చిబౌలి ఐటీ జంక్షన్ వద్ద గచ్చిబౌలి పీఏఎస్ ఎంట్రెన్స్ నుంచి పోలీస్‌స్టేషన్‌లో పార్కింగ్ స్థలాన్ని తొలగించి ఐఐటీ జంక్షన్ వరకు అతిపెద్ద రోడ్డుగా విస్తరిస్తున్నారు. దాంతో సైబరాబాద్ సీపీ కార్యాలయం, ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్టిక్ట్రకు వెళ్లేవారు ఐఐటీ జంక్షన్ వద్ద సిగ్నల్ కోసం ఆగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక రోడ్డును నిర్మిస్తున్నారు. అంతేకాకుండా హెచ్‌సీయూ నుంచి వచ్చే ట్రాఫిక్ ఐఐటీ జంక్షన్ వద్ద ఆగకుండా లెఫ్ట్‌వెళ్లేవారు, నేరుగా వెళ్లేవారు సిగ్నల్ కోసం ఆగకుండా, జంక్షన్ వద్ద వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ÷నాన్షియల్ డిస్టిక్ట్ నుంచి రాయదుర్గం వైపు వెళ్లాలనుకునేవారు. ఐఐటీ వద్ద లెఫ్ట్ తీసుకొని, స్టేడియం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా రాయదుర్గం నుంచి షేక్‌పేట ÷÷-లవోవర్ వరకు, ఐకియా నుంచి హైటెక్‌సిటీ వరకు అక్కడి నుంచి మాదాపూర్ యశోద ఆస్పత్రి వరకు సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందించడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. బయోడైవర్సిటీ వద్ద సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఏర్పాటు చేసి ఎలా సక్సెస్ అయ్యారో ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద అదే పద్ధతి కొనసాగించడానికి పోలీసులు కసరత్తు చేస్తున్నారు. మరో 20 రోజుల్లో సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఐటీ



కారిడార్‌లో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ కు ఇప్పటికే హైరెజ్ కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ చిన్న ట్రాఫిక్ జామ్ ఏర్పడినా, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే ట్రాఫిక్ పోలీసులకు తెలిసేలా కెమెరాలను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ (పీఎస్ ఐవోసీ)కి అనుసంధానం చేశారు. అక్కడి నుంచి సిబ్బంది ట్రాఫిక్‌ను మానిటరింగ్ చేస్తారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ సైతం పరిస్థితిని సమీక్షించేలా ఆయన కార్యాలయానికి కనెక్ట్ చేశారు. ఇటీవల భారీ వర్షాలు వచ్చినప్పుడు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటు సైతం సత్ఫలితాలు ఇస్తాయని, ఎన్నాళ్లుగానో ఉన్న ఐటీ కారిడార్ ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని సైబరాబాద్ ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూరా సిగ్నల్ ఫ్రీ ప్రయాణాలు సాగేలా అండర్‌పాస్‌లను ప్రభుత్వం

అందుబాటులోకి తీసుకొస్తున్నది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వైపు నుంచి కేబీఆర్ పార్కు ప్రధాన గేటు వైపు 740 మీటర్ల మేర అతిపెద్ద భూగర్భ మార్గం నిర్మించనున్నారు. దీంతో ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్‌పోస్ట్ కంటే ముందు ఉండే అండర్‌పాస్ నుంచి సిగ్నల్ చిక్కులు లేకుండా రాకపోకలు సాగించే వెసులుబాటు కలగనుంది. మూడు లేన్లుగా అండర్ పాస్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. అలాగే సిగ్నల్ చిక్కులు లేకుండా జంక్షన్ల వారీగా బహుళ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. జూబ్లీ చెక్‌పోస్ట్ వద్ద మాత్రం రెండో లెవల్‌లో ఓ వంతెన ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్‌పాస్‌లు, ఓ వంతెన ప్రతిపాదించారు. యూసుఫ్‌గూడ వైపు నుంచి వచ్చే వాహనాలు మూడు లేన్ల వంతెన నుంచి జూబ్లీచెక్‌పోస్ట్ వైపు వెళ్లనున్నాయి. జూబ్లీచెక్‌పోస్ట్ నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్‌గూడ వైపు, కేన్సర్ ఆస్పత్రి వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్‌పాస్ వినియోగించాల్సి ఉంటుంది. జూబ్లీచెక్‌పోస్ట్ వద్ద రెండు వంతెనలు, ఓ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇందుకు రూ.229 కోట్లు అవసరమని అంచనా వేశారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ ?36 (పెద్దమ్మ గుడి వైపు) మూడు లేన్ల చొప్పున రెండు వైపులా వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఆరు లేన్ల వంతెన అందుబాటులోకి రానుంది. రోడ్ నెంబర్?45 వైపు నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు వెళ్లేందుకు మూడు లేన్ల అండర్‌పాస్, యూసుఫ్‌గూడ వైపు వాహనాల కోసం మరో అండర్‌పాస్ ప్రతిపాదించారు. కేన్సర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద ఓ అండర్‌పాస్, ఓ వంతెనను రూ.83 కోట్లతో ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి మహారాజ అగ్రసేన్ చౌరస్తా వైపు వెళ్తాయి. అగ్రసేన్ చౌరస్తా వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి జర్నలిస్ట్ కాలనీ చౌరస్తా వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనదారులు వంతెన మీదుగా మహారాజ అగ్రసేన్ జంక్షన్ వైపు వెళ్లే అవకాశం కలుగుతుంది. ఇలా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రకరకాల ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చేయడం మరో ఎత్తు కావాలి. టా వీలర్స్, ఆటోలకు ప్రత్యేక లైన్లు ఉంటే తప్ప కార్లు, బస్సులు సాఫీగా ముందుకు వెళ్లలేవు.

## పదేళ్లపాటు జైలులో నరకం

అర్బన్ నక్సలైట్ పేరుతో పలువురు మేధావులు జైళ్లలో మగ్గుతున్నారు. అలా మగ్గుతున్న వారిలో ప్రొఫెసర్ సాయిబాబా కాలం చెందారు. వరవరవరావు కూడా సుదీర్ఘకాలం జైలులో మగ్గారు. దాదాపు పదేళ్ల కారాగారం అనుభవిం చారు. దాంతీ తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. తొంభై శాతం అంగవైకల్యం.. మానవ హక్కుల ఉద్యమంలో మమేకం.. పదేళ్ల కారాగార వాసం.. కన్నతల్లి చివరి చూపులకు నోచుకోలేని దైన్యం.. రెండుసార్లు నిరూపితమైన నిర్దోషిత్వం.. ఇదీ శనివారం కన్ను మూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుదితీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి వచ్చింది. శనివారం కన్నుమూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుది తీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి



ఎవరినీ కలవనీయకుండా అలా చేస్తారు. వీల్‌ఛైర్‌కే పరిమితమై.. ఇతరుల సాయం లేకుండా దైనందిన కార్యకలాపాలూ నిర్వహించుకోలేని సాయిబాబాను కరోనా సమయంలో అలాంటి అండా సెల్‌లో ఉంచారు. దీంతో ఆయన నరకం అనుభవించారు. తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఎడమవైపు శరీరమంతా చచ్చుబడిపోయినా చికిత్స చేయించలేదని, నొప్పి నివారణ మాత్రలతో సరిపెట్టారని ఆయన ఆరోపించారు. అంగవైకల్యం, కరోనా ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు బెయిల్ ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులతోపాటు పలు పౌరహక్కుల సంఘాలు ప్రభుత్వానికి లేఖలు రాసినా ఫలితం లేకపోయింది. వైకల్యం, ఇతర సమస్యల కారణంగా సాయిబాబా ఆరోగ్యం క్షీణిస్తుండటంతో 2015 జూన్‌లో ముంబయి హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అదే ఏడాది డిసెంబరులో బెయిల్ రద్దు కావడంతో మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. 2016 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు మరోమారు బెయిల్ మంజూరు చేసింది. కానీ, 2017 మార్చిలో ఉపా చట్టం కింద సాయిబాబాను దోషిగా ప్రకటించి.. జీవితఖైదు విధిస్తూ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. దాంతో సాయిబాబాతోపాటు ఇతర నిందితులను నాగ్‌పూర్ కేంద్ర కారాగారానికి తరలించారు. గడ్చిరోలి కోర్టు తీర్పుపై విచారణ

వచ్చింది. ఏపీలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం నల్లమిల్లిలో రైతు కుటుంబంలో సాయిబాబా 1967లో జన్మించారు. తల్లిదండ్రులు గోకరకొండ సత్యనారాయణమూర్తి, సూర్యావతి. ఐదేళ్ల వయసులో సాయిబాబా కు పోలియో సోకి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నా.. చదువులో వెనుకబడలేదు. అమలాపురంలో డిగ్రీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదివారు. హైదరాబాద్‌లోని ఆంగ్ల, విదేశీ భాషల విశ్వవిద్యాలయం(నాటి సీఫెల్)లో ఎం.ఫిల్. చేశారు. 2003లో దిల్లీ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల రామ్‌లాల్ ఆనంద్ కళాశాలలో ఆంగ్లభాష సహాయ ఆచార్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2013లో దిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 1992లో హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్‌లో ఆయన సభ్యులుగా చేరారు. అప్పటి నుంచి మానవ హక్కుల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కాగా, ఉపా కేసు నేపథ్యంలో సాయిబాబాను దిల్లీ విశ్వవిద్యాలయం 2021లో ఉద్యోగం నుంచి తొలగించింది. మావోయిస్టు పార్టీకి చెందినవారితో కలిసి రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్(ఆర్‌డీఎఫ్) తరఫున సమావేశం ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై 2014 మే నెలలో సాయిబాబాను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు జేఎన్‌యూ విద్యార్థి హేమ్ కేశవాదత్త మిశ్ర, ఉత్తరాఖండ్‌కు చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాహి, మహేష్ కరిమన్ టిర్కీ, నారాయణ్ సాంగ్లీకర్, విజయ్ టిర్కీలనూ జైలుపాలు చేశారు. కరడు కట్టిన నేరగాళ్లను జైళ్లలోని అండా సెల్‌లో ఉంచుతారు.

జరిపిన ముంబయి హైకోర్టు.. 2022 అక్టోబరు 14న ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పును మర్నాడే సుప్రీంకోర్టు నిలిపివేసింది. పునర్విచారణ జరపాలని హైకోర్టును ఆదేశించింది. మళ్లీ విచారణ జరిపిన ముంబయి హైకోర్టు.. 2024 మార్చి 5న సాయిబాబా తదితరులను నిర్దోషులుగా ప్రకటించింది. కేసులో సమర్పించిన సాక్ష్యాలు నమ్మశక్యంగా లేవని పేర్కొంది. 2014 నుంచి 3,588 రోజులపాటు జైలులోనే ఉన్న ప్రొఫెసర్ సాయిబాబా అనేక ఆరోగ్య సమస్యలను ఎదురొన్నారు. నరాలు దెబ్బతినడం, కాలేయ సమస్యలు, బీపీ తదితర సమస్యలు చుట్టుముట్టాయి. వీటితోపాటు హృద్రోగ సమస్యలు కూడా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రొఫెసర్ సాయిబాబాతోపాటు విప్లవ రచయితర సంఘం (విరసం) నేత వరవరరావు ఆరోగ్యం దెబ్బతినడంతో వారి బంధువులు, అభిమానుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఆ తర్వాత 2022 అక్టోబర్‌లో బాంబే హైకోర్టులోని నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లడంతో సాయిబాబా విడుదలపై సుప్రీంకోర్టు 2022 అక్టోబర్‌లో స్టే ఇచ్చింది. ఆ కేసులో మహారాష్ట్ర సర్కారు వాదనను తిరిగి వినాలని బాంబే హైకోర్టుకే రిఫర్ చేసింది. దీంతో ఈ ఏడాది మార్చి 5న బాంబే హైకోర్టు ఆయనను మరోసారి నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.మార్చి 7న నాగ్‌పూర్ కేంద్ర కారాగారం నుంచి ఆయన విడుదలయ్యార. కోర్టు తీర్పు నేపథ్యంలో సాయిబాబా .. హైదరాబాద్‌లో భార్య వసంత, కుమార్తె మంజీరాతో కలిసి నివాసం ఉంటున్నారు.

# షేరాన్ పల్లిలో పడగ విప్పిన ఫ్యాక్షన్ తరహా గొడవలు

## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు స్థలం కొరకు ఒకే సామాజిక వర్గం లో చిచ్చు

## రాయల సీమను తలపించేలా మారునాయుదాలతో వెంబడించి దాడి

## ప్రాణ భయంతో పరుగులు తీసిన ఇండ్లల్లోకి చొరబడి దాడి

## ఒకే కుటుంబం పై 10 కుటుంబాలకు చెందిన వ్యక్తులు మూకుమ్మడి దాడి

## ఊరు విడిచిపెట్టి వెళ్లాలని హుకుం లేదంటే చంపేస్తామని బెదిరింపు

## గ్రామ బహిష్కరణ పేరుతో బాధిత కుటుంబాన్ని భయపెట్టే ప్రయత్నం








**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 15 :** పచ్చని చెట్ల మధ్యన ఉన్న పల్లె టూళ్ళో ఫ్యాక్షన్ నాగులు ఆదివారం నాడు పడగ విప్పాయి. రాయలసీమ లో మాదిరిగా సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, షేరాన్ పల్లి గ్రామంలో కూడ తన ఫ్యాక్షన్ పంజా విసిరింది. ఒకే కుటుంబంలో నలుగురు ఉన్న వ్యక్తుల పై పది కుటుంబాలు మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. ప్రాణ భయంతో పరుగులు తీస్తున్నా వెంబడించి మరి దాడి చేశారు. మాజి సర్పంచ్ ఇంట్లో తల దాచుకున్న మారునాయుదాలతో దాడికి తెగబడ్డారు. డోర్లు విరిగి పోయేలా తన్నారు. గుండెల మీద పిడి గుద్దులు గుద్దారు. రక్షించండి అని రక్షక భటులకు, 100 డయల్ చేసిన నెమ్మదిగా పోలీసులు వచ్చి బాధితులను తీసుకెళ్లారు. అప్పటి వరకు గ్రామంలో ఒక భయానక యుద్ధవతవరణం ఏర్పడిందనె చెప్పాలి. దీనికంతటికీ కారణం బాధితుల ఇండ్ల పక్కన కొంత స్థలం ఉంది. ఆ స్థలంలో అంబెడ్కర్ విగ్రహం ఏర్పాటు చెయ్యలన్నది దాడికి తెగబడ్డవారి కోరిక. దానికి బాధిత కుటుంబం తమ ఇంటి పక్కా ఉన్న కొద్దీ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట వద్దని అడ్డు పడటంతో అసలు గొడవకు కారణం అయ్యింది. బాధితులను మీరు ఈ ఊరి వారు కాదు గ్రామం విడిచి పోవాలని టార్చర్ మొదలు పెట్టారు. గ్రామంలో విగ్రాహా స్థలానికి అడ్డు పడితే చంపేస్తామని బెదిరిస్తున్నారని భాదితులు విలేకరుల దృష్టికి తీసుక వచ్చారు. అయితే ప్రాణ భయంతో భాదితులు గ్రామాన్ని విడిచి వెళ్లారు. అంబెడ్కర్ ఇలాంటి సంఘటనల కు విరుద్దమని, కొంతమంది అంబెడ్కర్ పెరు చెప్పుకొని అమాయక ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారికి తగిన బుద్ధి చెపుతామని ఈ సంఘటన తెలిసిన అసలు అంబెడ్కర్ వాదులు అంటున్నారు.



## కొండగట్టులో ఘనంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరకపూడి గాంధీ జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరికిపూడి గాంధీ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, చర్ల రామ కృష్ణా రెడ్డి, నాగేశ్వర రావు, తడికల రాజి రెడ్డి, ఎల్లం నాయుడు, డాకూరి అక్కి రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, అబ్బులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, టైల్స్ శ్రీను మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు వెల్లువ...




**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పి ఏ సి చైర్మన్, అరికెపుడి గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీ కొండగట్టు అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తిక్ తో పాటు డివిజన్ నాయకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు వెలగక ప్రజల ఇబ్బందులు

### పట్టించుకోవాలని ఫోన్లు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

### చర్యలు తీసుకోవాలని కోరుతున్న బిజెపి నాయకులు సంతోష్ గౌడ్ కాశి గారి వెంకటేష్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వీధి దీపాల సమస్యతో ప్రజలు ప్రమాదాల భారీన పడుతున్నారని బిజెపి నాయకులు సంతోష్ గౌడ్, కాశి గారి వెంకటేష్ లు ఆవేదన చెందారు. ఈ మేరకు వారు మంగళవారం మాట్లాడుతూ.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు గత వారం రోజుల నుంచి వెలగడం లేదని వారు అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్లు వెలగక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. దీంతో అనేక ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ప్రజాధనాన్ని వెచ్చించి హైమాస్ లైట్లను ఏర్పాటు చేసినప్పటికీ వీటి నిర్వాహణలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని వారు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.





## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు నివాళులర్పించిన చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ :** భారతదేశానికి తుది శ్వాస వరకు సేవ చేసిన మహా తపస్వి, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, శాస్త్రవేత్తగా కలాం భారత రక్షణ, అంతరిక్ష పరిశోధనా రంగాల్లో చేసిన కృషిని దేశం ఎప్పటికీ మరవదని పేర్కొన్నారు. తన రచనల ద్వారా యువతకు దేశ సేవ పట్ల స్ఫూర్తిని కలాం నింపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంజాత నవాబ్, చిదళ్ళ సత్యవేణి శ్రీనివాస్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, సాధినేని స్రవంతి శ్రీనివాస్, ఎం.ఎ. సలీమ్, మలగం రమేశ్, బంటు రమేశ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు ఉన్నారు.

## దహనసంస్కర కార్యక్రమం కొరకు 5 వేల అందజేత

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరా రెడ్డి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 15 :** సోమక్కపేట, గ్రామానికి చెందిన హన్మంతుగారి ప్రశాంత్ మరణించిన విషయం తెలుసుకొని వారి దహనసంస్కర కార్యక్రమం కొరకు 5 వేల రూపాయలు అందచేసినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దశరథ్, మండల ప్రధాన కార్యదర్శి ముకుంద సంతోష్ కుమార్ గారు, మండల %దీజేవీ% మాజీ అధ్యక్షులు సత్యం గారు, మండల సీనియర్ నాయకులు మన్నే దశరథ్ గారు, మండల నాయకులు బెస్త ఈశ్వర్ గారు, మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.






## అడవితల్లి రక్షకుడు కేసీఆర్.. అడవితల్లి భక్షకుడు రేవంత్ రెడ్డి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంత్ రెడ్డి

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):మాజీ సీఎం కేసీఆర్ అడవితల్లికి రక్షణగా ఉంటే..తాజా సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దేశ రక్షణ నెపంతో అడవితల్లి భక్షకుడిగా అవతారమెత్తి పచ్చని అడవితల్లికి సమాధి కడుతున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మొయినాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామగుండం అడవిలో నేవి రాడార్ స్టేషన్ శంకుస్థాపనను నిరసిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కేసీఆర్ హయాంలో హరితహారం పేరిట భావితరాల బాగు కోసం భారీగా మొక్కలు నాటితే..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సహజసిద్ధంగా పెరిగిన అడవులను అభివృద్ధి పేరిట అడవి చట్టలకు తూట్లు పొడుస్తున్నాడని గరం అయ్యారు. జంతువులు, అడవుల ఆరోగ్యంపైనే మానవుల ఆరోగ్యం ఆధారపడి ఉందంటూ రేవంత్ రెడ్డికి ఏద్దేవా చేశారు. ఓ వైపు మూసి ప్రక్షాళన అంటూ..మరోవైపు పచ్చని అడవులకే పంగణామాలు పెడుతున్నాడన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దామగుండం అడవిలో నేవి రాడార్ స్టేషన్ ను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బిష్మించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు కొత్త నర్సింహారెడ్డి, శ్రీహరి యాదవ్, జగన్మోహన్ రెడ్డి, దారెడ్డి వెంకట్ రెడ్డి, మోర శ్రీనివాస్, సుధాకర్ యాదవ్, నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ రావుఫ్, మాణిక్ రెడ్డి, షాబాద్ ప్రవీణ్, మూజహిద్, భాస్కర్, పరమేష్, షాబాద్ రాజు కుమార్ ,రవి, కార్తీక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ నేత బర్త్‌డే హంగామా - పోలీసులు కేసు నమోదు




మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి వరకు కాంగ్రెస్ నేత చిలుకూరు బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన ఘటనలో టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంగారుగడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు డీజేతో ర్యాలీ చేసినందుకు బాలు, ఆయన అనుచరులు ప్రజాశాంతిని భంగం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. చిలుకూరు బాలకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టినరోజు వేడుకల కోసం ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అనుమతి లేకుండా డీజే సౌండ్‌తో హంగామా సృష్టించారు. టూ టౌన్ పోలీసులు డీజే సిస్టమ్‌ను సీజ్ చేసి, చిలుకూరు బాలకృష్ణతో పాటు నిర్వాహకులు డీజే యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సెమీస్‌కు వెస్టిండీస్



దుబాయ్: ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ సెమీఫైనల్స్‌కు ప్రవేశించింది. మంగళవారం దుబాయ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన గ్రూప్-బీ చివరి లీగ్ మ్యాచ్‌లో వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో గెలిచి సెమీస్‌కు చేరింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యాన్ని విండీస్ అమ్మాయిలు 18 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఛేదనలో ఆ జట్టు సారథి హీలి మాథ్యూస్ (50), జోసెఫ్ (52), డాటిన్ (27) ధాటిగా ఆడారు. ఇంగ్లండ్ తరఫున సీవర్ బ్రంట్ (57) పోరాడింది. ఈ ఓటమితో ఇంగ్లీష్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. సెమీస్‌లో ఆస్ట్రేలియా.. దక్షిణాఫ్రికాతో తలపడనుండగా వెస్టిండీస్, న్యూజిలాండ్‌ను ఢీకొననుంది.



## విదిత్, దివ్యకు కోటి నజరానా

ముంబై: యువ గ్రాండ్‌మాస్టర్లు విదిత్ గుజరాతి, దివ్య దేశ్‌ముఖ్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి ప్రకటించింది. ఇటీవలే హంగేరి వేదికగా ముగిసిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణం గెలిచిన భారత పురుషుల, మహిళల జట్లలో సభ్యులుగా ఉన్న విదిత్, దివ్యకు చెరో కోటి రూపాయల చొప్పున నజరానా ప్రకటిస్తున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

## హాకీ వీరులకు జాక్‌పాట్



ఢిల్లీ: రెండ్రోజుల పాటు ఢిల్లీ వేదికగా జరిగిన హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) వేలంలో సుమారు 250 మంది ఆటగాళ్లు పేర్లు నమోదుచేసుకోగా భారత సారథి హర్మన్‌ప్రీత్ సింగ్ రూ. 78 లక్షల (సూర్మా హాకీ క్లబ్)తో అత్యధిక ధర దక్కించుకున్నాడు. అభిషేక్ నాయిన్ (రూ. 72 లక్షలు, శార్చి రార్ బెంగాల్ టైగర్స్), హార్దిక్ సింగ్ (రూ. 70 లక్షలు, యూపీ రుద్రాస్), గొంజలో పీలట్ (రూ. 68 లక్షలు, హైదరాబాద్ టైటాన్స్), జిప్ జనాస్సెన్ (రూ. 54 లక్షలు, తమిళనాడు గ్రాడన్స్)లు టాప్-5లో నిలిచారు. విదేశీ ఆటగాళ్లలో గొంజలోకే అత్యధిక ధర దక్కింది. మహిళల విషయానికొస్తే భారత డిఫెండర్ ఉదితా దుహన్ (రూ. 32 లక్షలు, బెంగాల్ టైగర్స్) అత్యధిక ధర దక్కించుకుంది.

## కమ్రాన్ శతకం

ముల్తాన్: పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ స్థానంలో జట్టులోకి వచ్చిన కమ్రాన్ గులామ్ (224 బంతుల్లో 118, 11 ఫోర్లు, 1 సిక్స్) అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో మెరిశాడు. ఇంగ్లండ్‌తో ముల్తాన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో గులామ్‌తో పాటు ఓపెనర్ సయీమ్ అయూబ్ (77) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి పాకిస్థాన్ 90 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది.

# భారత్‌కు ఎదురుందా?

- నేటి నుంచి న్యూజిలాండ్‌తో తొలి టెస్టు
- స్వదేశంలో దుర్భేద్యంగా టీమ్ఇండియా
- ఫామ్‌లేమితో కివీస్ సతమతం
- డబ్ల్యూటీసీ ఫైనల్ టార్గెట్‌గా బరిలోకి రోహిత్ సేన
- మ్యాచ్‌కు వర్షం ముప్పు



**ప్రత్యర్థి ఎవరైనా సొంతగడ్డపై అపజయమే లేకుండా దూసుకు పోతున్న భారత క్రికెట్ జట్టు బుధవారం నుంచి మరో అగ్రశ్రేణి జట్టుతో టెస్టు సమరానికి సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా నేటి నుంచే మొదటి టెస్టు ఆరంభం కానున్నది. ఇటీవలే బంగ్లాదేశ్‌తో ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి జోరుమీదున్న టీమ్ఇండియా.. కివీస్‌పైనా అదే ఫలితాన్ని పునరావృతం చేసి ఆస్ట్రేలియా పర్యటనకు ముందే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు వరుసగా మూడోసారి చేరాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు స్వదేశంలో ఆస్ట్రేలియాతో పాటు ఇటీవలే శ్రీలంక చేతిలో దారుణ పరాభవాలు ఎదుర్కొన్న న్యూజిలాండ్‌కు రోహిత్ అండ్ కో.ను అడ్డుకోవడం పెనుసవాలే.**

బెంగళూరు: స్వదేశంలో అభిమానులకు మరోసారి టెస్టు క్రికెట్ మజాను అందించేందుకు రోహిత్ సేన సిద్ధమైంది. సొంతగడ్డపై మంగళవారం నుంచి న్యూజిలాండ్‌తో 'చిన్నస్వామి' వేదికగా తొలి టెస్టు ఆడనుంది. బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో బంతితో పాటు బ్యాట్‌తోనూ ప్రత్యర్థికి చుక్కలు చూపించిన రోహిత్ సేన.. న్యూజిలాండ్‌పైనా అదే దూకుడును ప్రదర్శించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గత కొన్నాళ్ల ప్రదర్శన ఆధారంగా చూసినా ప్రస్తుత ఫామ్ పరంగా చూసుకున్నా ఈ సిరీస్‌లో టీమ్ఇండియానే తిరుగులేని ఫేవరేట్‌గా ఉంది. శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్ ఫామ్‌లో ఉండటం.. టెస్టులలో పునరాగమనం తర్వాత వికెట్ కీపర్ రిషభ్ పంత్ దూకుడు.. స్పిన్ ఆల్‌రౌండర్లు అశ్విన్, జడేజా ఆల్‌రౌండ్ షో.. బుమ్రా నేతృత్వంలోని పేస్ బలగం.. ఇలా అన్ని విభాగాల్లోనూ భారత్ దుర్భేద్యంగా ఉంది. కానీ కివీస్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. గత ఐదు టెస్టులలో ఆ జట్టు 4 మ్యాచ్‌లలో ఓడటం.. ప్రధాన బ్యాటర్లంతా ఫామ్‌లేమితో సతమతమవుతుండగా బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో ఆ జట్టు భారత్‌ను ఎలా అడ్డుకుంటుందనేది ఆసక్తికరం. న్యూజిలాండ్‌తో సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేస్తే ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకునే అవకాశముంది.

### బెంగ అంతా ఆ ఇద్దరి ఫామ్‌పైనే..

ఈ ఏడాది యశస్వీ, గిల్ సూపర్ ఫామ్‌లో కొనసాగుతున్నారు. గిల్ గత పది ఇన్నింగ్స్ (టెస్టు)లలో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలతో జోరుమీదుండగా జైస్వాల్ గడిచిన 8 ఇన్నింగ్స్‌లలో ఓ డబుల్ సెంచరీతో పాటు ఐదు అర్ధ శతకాలు సాధించడం విశేషం. త్వరలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వంటి కీలక సిరీస్ ఉన్న నేపథ్యంలో ఈ ఇద్దరూ ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందనడంలో సందేహం లేదు. అయితే మెడ కండరాల గాయంతో బాధపడుతున్న గిల్ మ్యాచ్ సమయానికి పూర్తి ఫిట్‌గా లేకుంటే తుది జట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశాలున్నాయి. పంత్ కూడా బంగ్లాతో సిరీస్‌లో సెంచరీతో తన పునరాగమనాన్ని ఘనంగా చాటగా అశ్విన్, జడేజా లోయరార్డర్‌లో బ్యాటింగ్ బాధ్యతలను విజయవంతంగా మోస్తున్నారు. ప్రధాన ఆటగాళ్లంతా జోరుమీదున్నా సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ ఫామ్ భారత్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఏడాది టెస్టులలో కోహ్లీ ఇంతవరకూ ఒక్క ఫిఫ్టీ కూడా చేయలేదు. కెప్టెన్ హిట్‌మ్యాన్ అడపాదడపా బ్యాట్ ఝుళిపిస్తున్నా గత 8 టెస్టులలో అతడి సగటు 35గానే ఉంది. ఈ ఇద్దరూ ఫామ్‌ను అందుకోవడం భారత్‌కు అత్యంత కీలకం.

### కివీస్ నిలుస్తుందా?

న్యూజిలాండ్ ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే ఆ జట్టు భారత్‌ను అడ్డుకోవడం కష్టంతో కూడుకున్నదే. తీవ్ర సంక్షోభంలో ఉన్న శ్రీలంక కూడా ఇటీవల న్యూజిలాండ్‌ను 2-0తో ఓడించగా స్వదేశంలో కూడా వారికి ఆస్ట్రేలియా చేతిలో రెండు టెస్టులలోనూ దారుణ పరాభవమే ఎదురైంది. లంక పర్యటనలో ఆ జట్టు బ్యాటర్ ఒక్కరంటే ఒక్కరు కూడా మూడంకెల స్కోరు చేయలేదు. అదీగాక తొలి టెస్టుకు న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అందుబాటులో లేకపోవడం ఆ జట్టుకు పెద్ద లోటు. బెంగళూరు పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలించే అవకాశాలుండటంతో జడేజా, అశ్విన్ మాయాజాలన్ని కివీస్ బ్యాటర్లు ఏ మేరకు నిలువరిస్తారో చూడాలి. స్పిన్నర్లతో పాటు పేసర్ బుమ్రా రూపంలోనూ పర్యాటక జట్టుకు ముప్పు పొంచి ఉంది. తొలి టెస్టుకు ముందే న్యూజిలాండ్ యువ పేసర్ బెన్ సీర్స్ మోకాలి గాయంతో సిరీస్ నుంచి తప్పుకోవడం ఆ జట్టుకు మరో షాక్. భారత్‌లో ఇంతవరకూ టెస్టు సిరీస్ నెగ్గని కివీస్ ఈ సిరీస్‌లో ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరం.

### వర్షం ముప్పు

బెంగళూరు టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉంది. ఆట సాగే ఐదు రోజుల పాటూ కర్నాటక రాజధానిలో వర్షం కురిసే అవకాశాలు హెచ్చుగా ఉన్నట్టు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాన కారణంగా మంగళవారం భారత ప్రాక్టీస్ సెషన్ కూడా రైద్దైంది. మ్యాచ్ జరిగే తొలి రెండు రోజులు 70-90 శాతం, మూడో రోజు 60%, చివరి రెండు రోజులు 25-40 శాతం వర్షం పడే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. బంగ్లాతో కాన్పూర్ టెస్టులోనూ వర్షం వల్లే సుమారు మూడు రోజుల ఆట సాధ్యం కాలేదు. అయితే కాన్పూర్‌తో పోలిస్తే చిన్నస్వామిలో వర్షం నీటిని బయటకు పంపించి మైదానాన్ని సిద్ధం చేసే అత్యాధునిక 'సబ్‌ఎయిర్ సిస్టమ్' ఇక్కడ అందుబాటులో ఉంది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## రోడ్డున పడ్డ ఆడబిడ్డకు లూలూ ఛైర్మన్ అండ

### ఆర్థిక సాయం అందించి ఆదుకున్న యూసుఫ్ అలీ

**తిరువనంతపురం,,(క్రైమ్ మిర్రర్):** ఆసరా కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కేరళ మహిళకు బిలియనీర్ లూలూ గ్రూప్ ఛైర్మన్ ఆపన్నహస్తం అందించారు. ఆమె అప్పుకట్టి, మరో పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆయనే లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ. ఈ వ్యాపారవేత్త చూపిన ఉదారతపై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. కేరళలోని నార్త్ పరవుర్‌కు చెందిన సంధ్య అనే మహిళ, ఆమె భర్త ఇంటి నిర్మాణం కోసం ఒక ప్రైవేటు సంస్థలో రుణం తీసుకున్నారు. 2019లో రూ.4 లక్షల అప్పు చేశారు. అయితే రెండేళ్ల తర్వాత పిల్లల్ని భార్యను వదిలేసి ఆ భర్త వెళ్లిపోయాడు. దాంతో ఆ అప్పు భారం మొత్తం ఆమెపై పడింది. వడ్డీలు పెరిగి రూ.8 లక్షలైంది. ఆ మొత్తం చెల్లించాలంటూ ఆమెకు నాలుగుసార్లు వార్నింగ్ ఇచ్చామని సదరు సంస్థ వెల్లడించింది. తర్వాత చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. బతుకుదెరువు కోసం ఒక దుస్తుల దుకాణంలో పనిచేస్తోన్న ఆమె.. ఇటీవల పనిలోకి వెళ్లిన తర్వాత రుణం ఇచ్చిన సంస్థ ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంది. ఆ విషయం తెలిసిన ఆమె.. తన సామాన్లు తీసుకుంటామని అభ్యర్థించినా వారు అంగీకరించలేదు. దాంతో వారు కట్టుబట్టలతో రోడ్డుపై నిలబడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం స్థానికుల్లో ఆగ్రహం తెప్పించింది. ఆ వ్యవహారం అంతా మీడియాలో ప్రసారం కావడంతో విషయం యూసఫ్ అలీ దృష్టికి చేరింది. ఆయన తన సిబ్బందిని పంపి రుణం మొత్తం చెల్లించడమే కాకుండా, ఆమెకు రూ.10లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందజేశారు. ఈ బిలియనీర్ చేసిన సహాయం ప్రతిఒక్కరినీ కదిలించింది. దీనిపై సంధ్య మీడియాతో మాట్లాడుతూ.. తన కుటుంబాన్ని దుర్భరస్థితి నుంచి బయటపడేసిన యూసఫ్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నటి జెత్వానీ కేసులో పోలీసుల ముందస్తు బెయిల్

### విచారణ జరిపిన కోర్టు... కేసు 23కు వాయిదా

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ముంబై నటి జెత్వానీ కేసులో పోలీసు అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును తాజాగా సీఐడీకి అప్పగించారని , కౌంటర్లు వేసేందుకు సమయం ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యర్థించారు. కేసు డిస్పోజ్ అయ్యే వరకు పోలీస్ అధికారులకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలయ్యే విధంగా చూడాలని పిటిషనర్‌ల తరపున న్యాయవాదులు అభ్యర్థించారు. ఈ అంశాలను నోట్ చేసుకున్న న్యాయస్థానం.. కేసు తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. కాగా.. నటి జెత్వానీ కేసు విచారణను సీఐడీకి అప్పగిస్తూ ఇటీవల డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తు చేయగా... సీనియర్ పోలీసు అధికారులు నిందితులుగా ఉండటం, ముంబై లింక్‌ల నేపథ్యంలో సీఐడీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ప్రథమ నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో నిందితులుగా ఉన్న అప్పటి విజయవాడ సీపీ క్రాంతి రాణా, డీసీపీ విశాల్ గున్ని, దర్యాప్తు అధికారి సత్యనారాయణ ముందస్తు బెయిల్ కోసం హైకోర్ట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. వైసీపీ హయాంలో జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా.. దాని ఆధారంగానే విమానంలో వెళ్లి మరీ ఆమెను విజయవాడకు తీసుకొచ్చారు. దీంతో తప్పుడు కేసు పెట్టి, అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని పోలీసులకు నటి జెత్వానీ ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిరబంధించారని ఆమె పేర్కొన్నారు. తన పూర్వాపరాలు, ముంబైలో తన నివాసం తదితర అంశాలపై విశాల్ గున్ని ద్వారా ఆరా తీయించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. కేసు పెట్టిన విషయాన్ని తెలుసుకున్న అతడు పరారవడంతో పోలీసులు ముమ్మరంగా గాలించి గత నెలలో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడ 4వ ఏసీఎంఎం జడ్జి

# బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

## భారత్‌పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా



నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలీస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ।సతినీబీబ ఇసతిపతినిజీ జీఇబితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమ్యూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఆరోపణలకు ఒట్టావా ఎలాంటి ఆధారాలను చూపకపోవడం గమనార్హం.

## అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం కేసు

### 48 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

### నిందితులను అరెస్ట్ చేసినట్లు హోంమంత్రి ప్రకటన

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్ళపై అత్యాచారం చేసిన ఘటనలో 48 గంటల్లో నిందితులను పోలీసులు పట్టుకున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పోలీసులు సమర్థంగా పనిచేసి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఘటనలో నిందితులకు వేగంగా శిక్ష పడాలని ఆదేశాలు జారీ చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ దీనిపై విచారణ కోసం కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందులో ప్రజల. భాగస్వామ్యం కూడా కోరుతున్నా మన్నారు. తమ ఇళ్ల వద్ద, వ్యాపార వాణిజ్యం సముదాయాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసు శాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్‌లు కూడా ఉన్నాయని, వాటిని వినియోగించి నేర నియంత్రణకు సహకరించాలని హోంమంత్రి అనిత కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే సత్యసాయి జిల్లాలో జరిగిన అత్యాచార ఘటనలో అత్యంత వేగంగా విచారణ కోసం దొరికిన 5 గురు నిందితుల్లో ఒకరిపై 37 కేసులు ఉన్నాయని, అతనిపై అత్యాచార ఆరోపణలు కూడా ఉన్నాయని, అందుకే త్వరితగతిన విచారణకు ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నామని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లాలో ఈనెల 12 వతారీఖున అత్తాకోడళ్లు సామూహిక అత్యాచారానికి గురయ్యారని.. సంఘటన జరిగిన 48




గంటల్లోనే పోలీసులు నిందితులను పట్టుకొని రిమాండు విధించారని హోంమంత్రి అనిత తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఈ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఆడపిల్లపై నేరం చేయాలనే ఆలోచన వస్తేనే భయం వేసే పరిస్థితి తేవాలని సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహించారన్నారు. సీసీ కెమెరాలు బద్దలు కొట్టినా వారిని రెండు వందల కిలోమీటర్లు చేజ్ చేసి కొండలు గుట్టల్లో కూడా వెతికి 48 గంటల్లో పట్టుకున్నారని చెప్పారు. వారంతా నేరచరిత్ర కలిగిన వ్యక్తులని.. నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారని.. వారిలో ఉన్నవారిపైనా చాలా కేసులు ఉన్నాయన్నారు. ప్పునిసరిగా శిక్షపడుతుందనే ఆలోచన వస్తేనే ఇలాంటి కేసులు తగ్గుతాయని హోంమంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ఇలాంటి కేసులు వస్తే వాటిని స్పెషల్ కోర్టులకు పంపుతామన్నారు. గత ప్రభుత్వంలో ఒక రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా జరగలేదని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ చేస్తున్నామన్నారు. దసరా సమయంలో, ఆ తరువాత భనానీల రాక విషయంలోనూ పోలీసులు గొప్పగా పనిచేశారని హోంమంత్రి అనిత కొనియాడారు.

## తైవాన్ చుట్టూ చైనా మిలిటరీ విమానాల చక్కర్లు

### ఆందోళన వ్యక్తం చేసిన జపాన్

**తైపీ,,(క్రైమ్ మిర్రర్):** స్వతంత్ర ద్వీపదేశమైన తైవాన్ చుట్టూ 153 చైనా మిలిటరీ విమానాలు చక్కర్లు కొట్టినట్లుగా తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. మంగళవారం ఉదయం 6 గంటల వరకు తైవాన్‌ను చుట్టుముట్టి న విమానాల వివరాలను రికార్డు చేసినట్లు పేర్కొంది. 25 గంటల వ్యవధిలో చైనా నౌకాదళానికి చెందిన 14 నౌకలను నమోదుచేసినట్లుగా తెలిపింది. ఇది అసమంజసమని, సహేతుకం కాదని, రెచ్చగొట్టే చర్యలా ఉందని రక్షణశాఖ ఉన్నతాధికారులు చైనాపై మండిపడ్డారు. గతంలో ఎప్పుడూ ఇలా ఒకేరోజు యుద్ధ విమానాలతో విన్యాసాలు నిర్వహించలేదన్నారు. కాగా తమ దేశానికి చెందిన యోనాగుని ద్వీపం సమీపంలో చైనా కసరత్తులు చేపట్టడంపై జపాన్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసింది. చైనా చేపడుతున్న చర్యలను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని జపాన్ డిప్యూటీ చీఫ్ కేబినెట్ సెక్రటరీ కజుహికో అయోకి తెలిపారు. ఈ ఘటనపై తాజాగా అమెరికా స్పందించింది. చైనా చేపట్టిన చర్యల వల్ల ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడింది. బీజింగ్ సంయమనంతో వ్యవహరించాలని పేర్కొంది.చైనా సోమవారం తైవాన్ చుట్టూ ఆర్మీ, నేవీ, వాయుసేన, క్షిపణి బలగాలను మోహరించి, భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. సముద్ర జలాల్లో విమానవాహక నౌకలను రంగంలోకి దించింది. పొరుగుదేశాన్ని దాదాపు అన్నివైపుల నుంచి దిగ్బంధించినట్లుగా రోజంతా కొనసాగించిన యుద్ధ విన్యాసాలను సాయంత్రానికి ముగించినట్లు చైనా సైన్యం పీఎల్ఏ ప్రకటించింది.

## ఇవిఎంలను తప్పు పట్టడం సరికాదు

### ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా: సిఇసి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారని అన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమధానమిస్తామన్నారు. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్, పశ్చిమబెంగాల్‌లోని జసిర్‌హట్ లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.

## 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బాబు సమావేశం

### మద్యం, ఇసుక వ్యవహారాల్లో తలదూర్చకుండా కట్టడి

### ప్రభుత్వ కార్యక్రమాలపై దిశా నిర్దేశం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది.



# విమర్శలే మేలు చేశాయి..



కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నానని, అయితే వాటిని పాజిటివ్‌గా తీసుకోవడం వల్ల నటిగా రాణించగలిగానని చెప్పింది అగ్ర కథానాయిక దీపికా పదుకోన్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి సంగతుల్ని పంచుకుంది. ఆమె మాట్లాడుతూ 'బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయినప్పుడు సినిమా సమీక్షల్లో నాపై తీవ్రంగా విమర్శలు చేశారు. నాకు హిందీ డబ్బింగ్ చెప్పిన వాయిస్‌తో నా లుక్స్‌కు ఏమాత్రం సరిపోలేదని విమర్శించారు.నేను డైలాగ్స్ చెప్పిన విధానం కూడా బాగాలేదన్నారు. అయితే వాటిని చూసి ఏ మాత్రం కుంగిపోలేదు. నన్ను నేను మార్చుకోవడానికి ఆ రివ్యూలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. మరోసారి తప్పు జరగొద్దని నాలో సంకల్పాన్ని పెంచాయి. అప్పటి సమీక్షలే నన్ను మార్చివేశాయి. ఒక్కోసారి విమర్శలే మనకు మేలు చేస్తాయి. వాటిని హుందాగా స్వీకరించాలి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో భారీ సినిమాలతో బిజీగా ఉంది. దీపికా పదుకోన్ కథానాయికగా నటించిన 'సింగమ్ అగైన్' నవంబర్ 1న విడుదల కానుంది.

# ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్


రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా నటిస్తున్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్'. అశోక్ రెడ్డి కడదూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ దాస్యన్ నిర్మాత. గురువారం ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్‌ను హీరో రానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ఇన్నోవేటివ్ కథాంశంతో చిత్రాన్ని తెరకెక్కించారని అన్నారు.వినూత్న కథతో ఈ సినిమా ను రూపొందించామని, ఆద్యంతం వినోద ప్రధానంగా ఆకట్టుకుంటుందని, మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని దర్శకుడు అశోక్ రెడ్డి పేర్కొన్నారు. అజయ్‌ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ కొప్పెర, సంగీతం: సురేష్ బొబ్బిలి, దర్శకత్వం: అశోక్ రెడ్డి కడదూరి.

# యుద్ధానికి సిద్ధం



'వార్'కి సిద్ధం అవుతున్నారు ఎన్టీఆర్. హృతిక్ రోషన్‌తో ఆయన యుద్ధం చేయనున్నారు. ఇక ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటించిన 'దేవర:పార్ట్ 1' గత నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ .కె నిర్మించిన ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. తొలి భాగం సూపర్ హిట్ కావడంతో 'దేవర' రెండో భాగంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఒక నెల విరామం తీసుకుని రెండో భాగం పనులు మొదలు పెట్టమని కొరటాల శివకి ఎన్టీఆర్ సూచించారట. ఇక ఎన్టీఆర్ మాత్రం 'వార్ 2' చిత్రం షూట్‌లోపాల్గొనడానికి రెడీ అవుతున్నారు. ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్న సినిమా 'వార్ 2'. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. జాన్ అబ్రహాం, కియారా అద్వానీ తదితరుల కాంబినేషన్‌లో 'వార్ 2'ని యశ్ రాజ్ ఫిలింస్ సంస్థ నిర్మిస్తోంది. స్పై థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ మూవీలో నెగటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నారని టాక్.ఇప్పటికే అటు ముంబై ఇటు హైదరాబాద్ షెడ్యూల్స్‌లో హృతిక్%-%ఎన్టీఆర్‌లపై కాంబినేషన్ సీన్స్ చిత్రీకరించారు మేకర్స్. అయితే 'దేవర:పార్ట్ 1' సినిమా ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్న ఎన్టీఆర్ 'వార్ 2' షూట్‌కి కాస్త గ్యాప్ ఇచ్చారు. దసరా పండగ తర్వాత ఈ సినిమా కొత్త షెడ్యూల్‌ను ప్లాన్ చేసింది యూనిట్. ఈ షెడ్యూల్‌లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌ల మధ్య క్లైమాక్స్ ఫైట్‌ని చిత్రీకరించనున్నారట. 2025 ఆగస్టు 14న ఈ సినిమా విడుదల కానుంది.

# విదేశీ అమ్మాయిని.. హిందీ రాదనుకున్నారు!



బాలీవుడ్ బ్యూటీ అదా శర్మ తొలిసారి కెమెరా ముందు నటించిన చిత్రం 1920. ఈ హారర్ చిత్రంతోనే ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ మూవీ చిత్రీకరణ సమయంలో చాలామంది తనను చూసి విదేశీ నటి అనుకున్నారట! తాజాగా ఈ విషయాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. '1920 సినిమా షూటింగ్ ఎక్కువ భాగం లండన్‌లోనే జరిగింది. అక్కడ ఎండ అనేదే లేదు. దానికి తోడు విపరీతమైన చలి. అప్పుడు నేను బ్లూ లెన్స్ పెట్టుకున్నాను. నన్నలా చూసి చాలామంది నేను విదేశీ అమ్మాయి అనుకున్నారు. నాకసలు హిందీయే రాదని అభిప్రాయపడ్డారు. చాలాకాలం అదే భ్రమలో ఉండిపోయారు. కానీ నేను భారతీయురాలినే, నాకు హిందీ వచ్చు అని ఏనాడూ క్లారిటీ ఇవ్వాలనిపించలేదు. పైగా అప్పట్లో సోషల్ మీడియా అంటేనే అంతగా తెలియదు. ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా లేను' అని చెప్పుకొచ్చింది. ఇకపోతే అదా నటించిన రీటా సాన్యల్ వెబ్ సిరీస్ హాట్‌స్టార్‌లో అక్టోబర్ 14 నుంచి ప్రసారం కానుంది.



# షారుఖ్ ఖాన్ కుమార్తెపై యంగ్ హీరో ఇంట్రెస్టింగ్ కామెంట్స్

బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ ముద్దుల తనయ, నటి సుహానా ఖాన్‌పై యంగ్ హీరో వేదాంగ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె మేకప్ వేసుకోవడానికి చాలా సమయం తీసుకుంటుందని, షూటింగ్ సమయంలో ఆమె టీమ్ అంతరాయం కలిగించేదని చెప్పారు. ఆయన కీలకపాత్రలో నటించిన తాజా చిత్రం 'జిగ్రా'. ఆలియా బట్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రం. తాజాగా వేదాంగ్ రైనా మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా తొలి సినిమా కోస్టార్ సుహానా ఖాన్‌పై ఎప్పుడైనా కోపం వచ్చిందా అని విలేకరి ప్రశ్నించాడు. దీనిపై వేదాంగ్ స్పందిస్తూ.. 'సుహానా చాలా మంచి అమ్మాయి. అందరితో కలిసిపోతుంది. కోపం వచ్చేలా ఆమె ప్రవర్తించదు. కానీ ఒక విషయంలో మాత్రం నాకు కొంచెం చిరాకుగా అనిపించేది. ఆమె రెడీ కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. షూటింగ్ సమయంలో మేమంతా రెడీ అయి ఆమె కోసం ఎదురు చూసేవాళ్లం. దాదాపు గంట లేట్‌గా సెట్‌పైకి వచ్చేది.

# ఎందుకింత నెగెటివిటీ?.. ట్రోల్స్‌పై మండిపడ్డ అనన్య నాగళ్ల!



టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల ఇటీవలే డార్లింగ్ సినిమాతో ప్రేక్షకులను అలరించింది. అంతకుముందు తంత్ర అనే హారర్ మూవీతో మెప్పించింది. ప్రస్తుతం పొట్టేల్ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇటీవల అనన్య ఓ వీడియో షేర్ చేసింది. దానిపై ఓ రేంజ్‌లో నెగెటివ్ ట్రోల్స్ వచ్చాయి. దీంతో తన వీడియోపై వస్తున్న ట్రోల్స్‌పై అనన్య స్పందించింది. ఎందుకింత నెగెటివిటీ అంటూ మండపడింది. ప్లాస్టిక్ వాడకం తగ్గించమని వీడియో షేర్ చేశా. దానిపై కొందరు విమర్శలు చేశారు. నేను చెప్పిన విషయం నచ్చితే చేయండి.. అంతేకానీ ఎందుకింత నెగటివిటీ ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించింది. అది ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. కాగా.. సోషల్‌మీడియాలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉండే అనన్య.. ఇటీవల ఓ వీడియో షేర్ చేశారు. అందులో స్ట్రా సాయం లేకుండా కొబ్బరిబొండం నీళ్లు తాగుతూ కనిపించారు. మాములుగా నేను స్టీల్ స్ట్రా వెంట తెచ్చుకుంటాను.. అది లేని పక్షంలో ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ప్లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయి అని రాసుకొచ్చారు. దీనిపై పలువురు నెటిజన్లు నెగెటివ్ కామెంట్స్ చేశారు. 2019లో విడుదలైన 'మల్లేశం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఆ తర్వాత పవన్? కల్యాణ్? చిత్రం 'వకీల్ సాబ్'తో మరింత ఫేమస్ అయింది. గతేడాది సమంత లీడ్ రోల్ పోషించిన శాకుంతల చిత్రంలోనూ అనన్య ఓ పాత్రలో అభిమానులను మెప్పించింది. తాజాగా ఆమె నటించిన పొట్టేల్ అక్టోబర్ 25న విడుదల కానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.